జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

- ఘనంగా జయంతి
- నివాళులర్పించిన నేతలు
- ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు



ధారూరు: వికారాబాద్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్, ఎమ్మెల్యే కాలె యాదయ్య

పరిగి, ఏప్రిల్ 5 : మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం పరిగిలోని ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా తన పరిపాలనదక్షతతో దేశానికి విశేష సేవలందించారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, కౌన్సిలర్లు నాగేశ్వర్, ఎదిరె కృష్ణ, వెంకటేశ్, వారాల రవీంద్ర ఉన్నారు.

ధారూరు: వికారాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక, రాజకీయ ఉద్యమాలను ఏక కాలంలో నడిపించిన యోధుడని పేర్కొన్నారు.

కొడంగల్: అంబేద్కర్ కూడలిలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎంపీపీ ముద్దప్ప దేశముఖ్‌తో పాటు జగ్జీవన్ రామ్ యోజన సంఘం నాయకులు నివాళులర్పించారు. బహుజనుల అభ్యున్నతికి జగ్జీవన్‌రామ్ ఎనలేన సేవలను అందించినట్లు కొనియాడారు. ఈ కార్యకమంలో అంబేద్కర్ యువజన సంఘం తాలూకా అధ్యక్షుడు రమేశ్ బాబు, జగ్జీవన్‌రామ్ యోజన సంఘం నాయకులు కృష్ణ రాజు, రమేశ్, సాయిలు, దస్తప్ప, చింటూ, రాములు పాల్గొన్నారు.

మర్పల్లి: మండల కేంద్రంతో పాటు పట్లూర్, కోట్‌మర్పల్లి, సిరిపురం తదితర గ్రామాల్లో బీజేఆర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జగ్జీ వన్‌రామ్ జయంతి జరుపుకొన్నారు. ఆయన విగ్రహానికి, చిత్ర పటా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవ లను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల యువజన సంఘం సభ్యులుపాల్గొన్నారు.

నవాబుపేట: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గల జగ్జీవన్ రామ్ విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే యాదయ్య పూల మాల వేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉప ప్రధానిగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడా రు. యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రాంరెడ్డి, న్యాలం ప్రకాశం, జానీ, రత్నం, శివరాజ్, కృష్ణయ్య, మధుసర్సింహులు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రవికుమార్ మాదిగ పాల్గన్నారు.

దోమ: దిర్సంపల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ కాలనీ అసోసి యేషన్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ కుల రహిత సమాజం కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో అసో సియేషన్ ఉపాధ్యక్షుడు బద్రీ, యువకులు రాములు, వెంకటయ్య, శ్రీనివాస్, హన్మంతు, కృష్ణ, చిరం జీవి, గోపి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



పరిగి: జగ్జీవన్‌రామ్‌కు విగ్రహానికినివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

కులకచర్ల: చౌడాపూర్ మండల కేంద్రంలో ..

కులకచర్ల: కులకచర్ల మండల కేంద్రంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకోసం కృషిచేయాలన్నారు. చౌడాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో చౌడాపూర్ మండల యువజన సంఘాల అధ్యక్షుడు అశోక్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సలీమ్, పూలే అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు వెంకటేశ్, జేఏసీ జిల్లా నాయకులు గాంగ్య నాయక్, బీజేపీ జిల్లా నాయకులు శ్రీను, మాజీ ఉపసర్పంచ్ శివకుమార్, రైతు కమిటీ అధ్యక్షుడు యాదయ్య, బుచ్చయ్య, ప్రభు, రమేశ్, ఆంజనేయులు, సుధీర్, ప్రభు, జంగయ్య, అనంతయ్య, యాదయ్య, ఆనంద్, బాలు, బాబు పాల్గొన్నారు.

కులకచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన జగ్జీ వన్‌రామ్ జయంతిలో దళిత యువజన సంఘం మండల అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్, ప్రధాన కార్యదర్శి గుండుమల్ల నర్సింహులు, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, నాయకులు గోవర్ధన్ రెడ్డి, జోగు వెంకటయ్యగౌడ్, ఎమ్మార్పీఎస్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రాములు, సంఘం సభ్యులు ఎల్లయ్య, శ్రీనివాస్, మొ గులయ్య, వెంకటయ్య, నర్సింలు, బాబు, బిచ్చయ్య, భీమ్ సేన్, శ్రీనివాస్, యాదయ్య, నర్సింహులు, అంజి, బాలు, భాను, మురళి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న డీసీఎంఎస్ జిల్లా మేనేజర్ శ్యాంసుందర్‌రెడ్డి

పరిగి, ఏప్రిల్ 5: రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని డీసీఎంఎస్ జిల్లా మేనేజర్ శ్యాంసుందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పరిగిలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన ధాన్యం తీసుకురావాల్సిందిగా సూచించారు. తద్వారా మద్దతు ధర పొందాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మైపాల్, డీసీఎంఎస్ బ్రాంచ్ మేనేజర్ డి.వెంకటయ్య, కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి జి.వెంకటేశ్, సిబ్బంది అనంతయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బపై ఆశ కార్యకర్తలకు అవగాహన

ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేస్తున్న డాక్టర్ మాధురి, సీహెచ్‌వో చంద్రప్రకాశ్

కులకచర్ల, ఏప్రిల్ 5 : ఎండతీవ్రత ఎక్కువగా ఉందని, వడదెబ్బ గురించి జాగ్రత్తలు తీసుకోవాలని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మాధురి, సీహెచ్‌వో చంద్రప్రకాశ్ తెలిపారు. శుక్రవారం కులకచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశకార్యకర్తలకు సమావేశం నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో తప్పా మిగతా సమయాల్లో బయటకు వెళ్లరాదన్నారు. ఈ సందర్భంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో 20 గ్రామాల ఆశకార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది స్వరూపరాణి, యాదమ్మ, విజయలక్ష్మి, సిరాజ్, ప్రశాంత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కులకచర్ల, ఏప్రిల్ 5 : మేపా రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శిగా ఉపాధ్యాయులు పడగాల నర్సింహులు నియామకమయ్యారు. మండల పరిధిలోని బండవెల్కిచర్ల పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో పీఎన్‌వీ పల్లె దరువు ఆడియో ఆల్బమ్‌ను మేపా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్, ప్రధాన కార్యదర్శి సంజీవ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సింహులును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ జగన్మోహన్ ముదిరాజ్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కులకచర్ల, ఏప్రిల్ 5 : మండల పరిధిలోని బండవెల్కిచర్ల పాంబండ రామలింగేశ్వర స్వామి రథోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలో ఆలయ ఈవో సుధాకర్, పాంబండ చైర్మన్ నర్సమ్మ రాములు, భక్తులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

కులకచర్ల, ఏప్రిల్ 5 : మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త, మాజీ సర్పంచ్ ఆంజనేయులు అనారోగ్యంతో మృతి చెందడంతో శుక్రవారం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యాన్ని చెప్పారు.ఆంజనేయులు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. మృతుడి అంత్యక్రియల కోసం రూ. 10వేలు సాయం అందించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు పీరంపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మృతి

కులకచర్ల, ఏప్రిల్ 5 : చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి చెందిన ఘటన కులకచర్ల మండల పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. చౌడాపూర్ మండలం వీరాపూర్ గ్రామానికి చెందిన రెబ్బనమోని వెంక టమ్మ (70) బుధవారం చౌడాపూర్ సంత కు వెళ్లి, అక్కడే స్పృహకోల్పోయి పడి పోయిందని తెలిపారు. గమనించిన స్థానికులు ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడి నుంచి మహబూబ్‌నగర్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందిందని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఏఎస్ఐ సత్యశీలారెడ్డి తెలిపారు.

నేడు అవగాహన సదస్సు

కులకచర్ల, ఏప్రిల్ 5 : కులకచర్ల మండల కేంద్రంలో శనివారం పాఠశాలల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల చైర్మన్‌లు, కన్వీనర్‌లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కులకచర్ల ఎంఈవో అబీబ్‌హైమద్ తెలిపారు. ఉదయం 11 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశానికి ఆయా గ్రామాల గ్రామ సంఘాల అధ్యక్షురాలు, అన్ని పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, సంబంధిత అధికారులు హాజరు కావాలని కోరారు.

ఘనంగా ఉత్సవాలు..

మర్పల్లి, ఏప్రిల్ 5: మండలంలోని బూచన్‌పల్లి గ్రామంలో బక్కప్ప ప్రభు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గ్రా మంలోని అంజనేయ దేవాలయం నుంచి బక్కప్ప ప్రభు ఆలయం వరకు రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలు, అగ్నిగుండం నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాల్లో గ్రామ పెద్దలు, ఇతర గ్రామాల భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

యాలాల, ఏప్రిల్ 5: మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పేరి రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్లా దయతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ అధ్యక్షుడు అక్బర్ బాబా, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

వివరాలను వెల్లడిస్తున్న రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్

చదివింది ఇంజినీరింగ్.. మత్తుపదార్థాలు విక్రయిస్తూ

పట్టుబడిన యువకుడు..15గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం

బండ్లగూడ, ఏప్రిల్ 5 : మత్తు పదార్థాలకు అలవాటు పడిన ఓ యువకుడు.. తాజాగా, అదే మత్తు పదార్థాలను అమ్మి సొమ్ము చేసుకుంటున్నాడు. ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ వివరాలను వెల్లడించారు. గుంటూరు జిల్లా అమరావతికి చెందిన జయచంద్ (26) ఇంజినీరింగ్ పూర్తి చేసి, బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వచ్చి అమీర్‌పేటలోని బాలుర హాస్టల్‌లో ఉంటున్నాడు. కొద్ది రోజులు ఓలా కారు నడిపిన జయచంద్.. ఆ తర్వాత విప్రో కంపెనీలో నాన్ ఐటీ కేటగిరిలో ఉద్యోగంలో చేరాడు. అక్కడ చెడు వ్యసనాలకు బానిసైయ్యాడు. అక్కడ ఎండీఎంఏ డ్రగ్‌ను తీసుకునే వ్యక్తి ద్వారా ప్రధాన నిందితుడైన బెంగళూర్‌కు చెందిన సోహన్ శ్రీధర్‌తో పరిచయం ఏర్పడింది. కాగా, శ్రీధర్ నుంచి జయచంద్ ఎండీఎంఏ డ్రగ్స్‌ను కొనుగోలు చేసి, బస్సులో హైదరాబాద్‌కు తీసుకువచ్చి విక్రయించాడు. ఈ క్రమంలో గత నెల 26వ తేదీన జయచంద్ బెంగళూర్‌లో 20 గ్రాముల ఎండీఎంఏను కొనుగోలు చేసి, అందులోంచి 5 గ్రాముల డ్రగ్స్‌ను వినియోగించి, 15గ్రాముల అమ్మకానికి ఉంచుకున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు మాదాపూర్ ఎస్ఓటీ డీసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్ఓటీ సిబ్బంది, రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్ నాగేంద్రబాబు కలిసి బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సన్‌సీటిలో నివాసముంటున్న జయచంద్ ఇంటిపై శుక్రవారం ఉదయం దాడి చేశారు. ఈ దాడిలో అతడి వద్ద నుంచి 15 గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నారు.

అప్పు చెల్లిస్తామని నమ్మించి.. హత్యాయత్నం

కాళ్లు మొక్కించుకుని వదిలిపెట్టిన వైనం

హయత్‌నగర్‌లో ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన

హయత్‌నగర్, ఏప్రిల్ 5 : తీసుకున్న అప్పును చెల్లిస్తామని రప్పించిన కొందరు వ్యక్తులు.. బాధితుడిని బంధించి హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం.. యాదాద్రి-భువనగిరి జిల్లాకు చెందిన పోచబోయిన సతీష్ డ్రైవర్. పెద్దఅంబర్‌పేటకు చెందిన జక్కల రమేశ్ రూ. 50 వేలు సతీష్‌కు ఇవ్వాల్సి ఉంది. సతీష్‌కు డబ్బు చెల్లించకుండా రమేశ్ తప్పించుకు తిరుగుతున్నాడు. ఫోన్‌లో మాట్లాడినా పొంతలేని సమాధానాలు చెబుతూ బెదిరిస్తున్నాడు. ఈ నెల 2వ తేదీన డబ్బులు ఇస్తానంటూ నమ్మించిన రమేశ్ తన ఆఫీసుకు సతీష్‌ను రప్పించుకున్నాడు. అప్పటికే తన మనుషులతో ఉన్న రమేశ్, పథకం ప్రకారం సతీష్‌ను బంధించి దాడికి పాల్పడ్డారు. చంపి కాలువలో పడేయాల్నా..? మా అందరి కాళ్లు మొక్కి వెళ్లిపోతావా.? అంటూ బెదిరించారు. జరుగుతున్న విషయాన్ని సైతం బాధితుడు తన ఫోన్లలో చిత్రీకరించాడు. కాళ్లు మొక్కించుకొని విడిచిపెట్టారు. తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందిన బాధితుడు సతీష్ శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పెళ్లి చేసుకుంటానని నమ్మించి లైంగికదాడి

కేసుతో ప్రమేయమున్న ముగ్గురిపై కేసు

మన్సూరాబాద్, ఏప్రిల్ 5: పెళ్లి జరిగిన విషయాన్ని దాచిపెట్టి.. మాయమాటలతో ఓ యువతిని ప్రేమలోకి దించాడు. ప్రేమిస్తున్నాను.. పెళ్లి చేసుకుంటానంటూ నమ్మించి లైంగికదాడికి పాల్పడ్డాడు. సదరు వ్యక్తి మోసాన్ని ఆలస్యంగా తెలుసుకున్న బాధిత యువతి ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. పోలీసులు, బాధితురాలి కథనం ప్రకారం.. బైరామల్‌గూడకు చెందిన యువతి (28) ప్రైవేటు ఉద్యోగి. కట్లా నరేశ్ రెడ్డి (32) ఫిల్మ్ సిటీలో ఉద్యోగం చేస్తున్నాడు. వీరిద్దరూ ఒకే సంస్థలో పని చేయడంతో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది. ప్రేమిస్తున్నాను.. పెళ్లి చేసుకుంటానంటూ యువతిని నమ్మించి, ఎల్బీనగర్‌లో ఓ అద్దె ఇల్లును తీసుకుని ఆమెను అందులో ఉంచాడు. ఆరు నెలల పాటు ఆమెపై లైంగికదాడికి పాల్పడ్డాడు. నెలలు గడుస్తున్నప్పటికీ పెళ్లి వాయిదా వేస్తున్నాడు. పెళ్లి చేసుకోవాలని ఆమె గట్టిగా ఒత్తిడి చేయడంతో రూమ్‌కు రావడం మానేశాడు. అతడి నిజస్వరూపం తెలుసుకుంది. నరేశ్‌రెడ్డికి అప్పటికే పెళ్లి అయ్యిందని, ప్రస్తుతం అతడు భార్యతో కలిసి చింతలకుంటలో ఉంటున్న విషయం తెలుసుకుంది. దీంతో బాధిత యువతి అతడి ఇంటికి వెళ్లింది. నరేశ్‌రెడ్డితో పాటు ఆయన భార్య, మరో వ్యక్తి రాజేశ్‌రెడ్డి కలిసి ఆమెపై అసభ్య పదజాలం, కులం పేరుతో దూషణకు పాల్పడ్డారు. తనను మోసం చేశాడని గ్రహించిన సదరు యువతి ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. యువతి ఫిర్యాదు మేరకు కట్లా నరేశ్‌రెడ్డితో పాటు అతడి భార్యపై, మరో వ్యక్తి రాజేశ్‌రెడ్డిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my clients intend to purchase the below schedule mentioned property and have paid a substantial amount as advance to 1) Sri Mohd Sayeeduddin Ghori S/o. Mohd Nayeesmuddin Ghori 2) Sri. Mohd Masiuddin Ghori S/o. Mohd Mohiuddin Ghori 3) Sri. Mohd Ghori S/o. Late Hasanuddin Ghori 4) Sri. Mohd Naseeruddin Ghori S/o. Late Basheeruddin Ghori 5) Sri. Mohd Asaduddin Ghori S/o. Late Hasanuddin Ghori 6) Sri. Yousufuddin Ghori S/o. Late Nayeemuddin Ghori and Others, who are the absolute owners of the below mentioned land. If any individual or persons, Banks, Institutions, Government Authority etc. having any kind of claim, right, title and interest in the below said property may contact the undersigned with all relevant original documents within Seven (7) days from the date of publication of this notice, failing which the transactions will be completed as per schedule and thereafter no claims and objections will be entertained in any manner whatsoever. Details of the schedule mentioned property land admeasuring Ac. 00-23 guntas (2783 Sq. Yds.) in Sy. No. 28/3 Bowenpally Village, Tirumalgiri Mandal, Secunderabad by bounded: North: Neighbour Land, South: Neighbour Land, East: Service Road NH-44, West: Land in Sy.No.28/2.

Sd/- **M/s. BISAWA & ASSOCIATES, SHARAD KUMAR BISAWA, VASANTH KUMAR BISAWA, NEERAJ TYAGI, N.V.S.RAMYA SREE,**
Advocates, Office at 15-2-451/5, Kishan Gunj. Hyderabad.
Ph. 9849815954.

సమాజానికి సేవలందించే ఇంజినీర్లను తీర్చిదిద్దాలి

ఏఐసీటీఈ చైర్మన్ సీతారామ్



జేఎన్‌టీయూహెచ్‌లో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న ఏఐసీటీఈ చైర్మన్ సీతారామ్, వర్సిటీ వైస్ చాన్సలర్ నర్సింహారెడ్డి తదితరులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 5 : సమాజానికి సేవలందించే గొప్ప ఇంజినీర్లను తీర్చిదిద్దాలని ఏఐసీటీఈ చైర్మన్ సీతారామ్ అన్నారు. శుక్రవారం జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ ఆడిటోరియంలో అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంగ్(సాంకేతిక విద్య) తెలంగాణ రాష్ట్రం అసోసియేషన్, జేఎన్‌టీయూహెచ్ ఆధ్వర్యంలో నావిగేటింగ్ ది అపార్చినిటీస్ ఇన్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఫర్ ఫ్యూచర్ భారత్ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఏఐసీటీఈ చైర్మన్ టి.జి.సీతారామ్, ఏబీఆర్ఎస్ఎం ఆల్ ఇండియా జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుట్టా లక్ష్మణ్, వర్సిటీ వైస్ చాన్సలర్ కట్టా నర్సింహా రెడ్డి, ఎంఎన్ఐటీ ప్రొఫెసర్ ఎన్.కె.మాలిక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధ్యాపకులు విద్యార్థులకు సహాయ సహకారాలందిస్తూ సమాజంలో ఉత్తమ ఇంజినీర్‌గా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లైంగికదాడికి యత్నం.. కేసు నమోదు

మన్సూరాబాద్, ఏప్రిల్ 5: బాలికపై లైంగికదాడికి యత్నించిన ఓ వ్యక్తిపై ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. నేరేడ్‌మెట్ నివాసి (17)బాలిక తండ్రికి ఇద్దరు భార్యలు. బాలిక తండ్రి ప్రస్తుతం ఎల్బీనగర్‌లో ఉంటున్నాడు. అతడు అనారోగ్యానికి గురి కావడంతో తండ్రిని చూసేందుకు బాధిత బాలిక ఈనెల ముడో తేదీన సోదరుడితో కలిసి ఎల్బీనగర్ వచ్చింది. తండ్రి మద్యం మత్తులో ఉండటంతో.. ఆ బాలిక సవతి తల్లి సూచన మేరకు ఆమె సోదరుడైన హరీశ్ ఇంట్లో పడుకుంది. అర్ధరాత్రి సమయంలో హరీశ్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ.. లైంగిక దాడికి యత్నించాడు. అతడి నుంచి తప్పించుకున్న బాలిక. జరిగిన విషయాన్ని సవతి తల్లికి చెప్పగా.. ఎవరికైనా చెబితే పరిణాలు తీవ్రంగా ఉంటాయని ఆమె హెచ్చరించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

నగరంలో భారీగా నగదు పట్టివేత

అబిడ్స్, ఏప్రిల్ 5: ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి ఖరీదైన వాహనంలో తరలిస్తున్న రూ. 40 లక్షల నగదును సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. రామకృష్ణ థియేటర్ పార్కింగ్‌లో నిలిపి ఉన్న ఎండీవర్ కారులో అక్రమంగా నగదును తరలిస్తున్నట్లు విశ్వసనీయంగా అందిన సమాచారం మేరకు సెంట్రల్ జోన్ పోలీసులు అక్కడికి వెళ్లి.. కారును తనిఖీ చేశారు. అందులో రూ.40 లక్షల నగదు బయటపడింది. కేసు తదుపరి విచారణ నిమిత్తం అబిడ్స్ పోలీసులకు అప్పగించారు.

ఎంజే మార్కెట్‌లో..

ఎంజే మార్కెట్ సమీపంలో వాహనాల తనిఖీలు చేపట్టిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తుల వద్ద నుంచి రూ. 21 లక్షల నగదు పట్టుకున్నారు. ఈ నగదుకు సంబంధించిన ఎలాంటి పత్రాలు లేకపోవడంతో తదుపరి విచారణ నిమిత్తం అబిడ్స్ పోలీసులకు అప్పగించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★Wanted Agents, Associates Franchise throughout Telangana for Abroad Medical College Admission. 8881116865 / 8881115253.
NT-311882-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సుప్రీంకోర్టు తీర్పుతో..బీజేపీ అవినీతి బట్టబయలు

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్

చిక్కడపల్లి, ఏప్రిల్ 5 : సుప్రీం కోర్టు తీర్పుతో ఎలక్టోరల్ బాండ్స్ విధానంలో అధికార పక్షం అవినీతి బట్టబయలైందని పలువురు వక్తలు అన్నారు. పాలమూరు అధ్యయన వేదిక, వీక్షణం కలెక్టివ్ సంయుక్త ఆధ్వర్యంలో ఎలక్టోరల్ బాండ్స్ విధానం, సుప్రీం కోర్టు తీర్పు పర్యావసానాలపై రౌంట్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ కంపెనీలు రాజకీయ పార్టీలకు అందులో ముఖ్యంగా బీజేపీకి కోట్ల రూపాయలు విరాళంగా ఇచ్చి.. ఇప్పుడు నష్టాన్ని చూపించడం ఆశ్చర్యకరమని అన్నారు. నష్టాల్లో ఉన్న కంపెనీలు ఏ విధంగా రాజకీయ పార్టీలకు కోట్ల రూపాయలు ఇస్తాయని ప్రశ్నించారు. ప్రజలను ఈ చర్చనుంచి దారి మళ్లించడానికి కేంద్ర ప్రభుత్వం తన చేతిలోని ఈడీ, సీబీఐ వంటి సంస్థలను ఉపయోగిస్తుందని విమర్శించారు. ప్రభుత్వాలు తప్పుడు విధానాలు అమలు చేయడం పెరిగిందన్నారు. ఇది ప్రజలకు, ప్రజాస్వామ్యానికి మంచిది కాదని తెలిపారు. సమావేశంలో ప్రొఫెసర్ పాపారావు, ప్రొఫెసర్ కోదండరాం, కన్నెగంటి రవి, తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం